www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 18 జనవరి 2023 | 5 | కాకినాడ



చొల్లంగి సొసైటీ భూముల్లో కలెక్టర్ కృతికాశుక్లా

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం చొల్లంగి ప్రాంతంలోని సర్వేనెంబర్ 230 నుంచి 235 వరకు ఉన్న 57 ఎకరాల 86 సెంట్లు సొసైటీ భూము లను జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల మంగళవారం పరిశీలించారు. అయ్యప్ప బ్రాకిష్ వాటర్ ఫిషర్మెన్ కోపరేటివ్ మల్టీపర్పస్ సొసైటీ 16.50 ఎకరాలు, మెరైన్ ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ 16.50 ఎకరాలు, ఎస్‌సి కార్పొరేషన్ కోఆపరేటివ్ సొసైటీ 15 ఎకరాలు ఉప్పలంక ఫిషర్మెన్ సొసైటీ 16.50 ఎకరాలకు సంబంధించిన భూములను జగనన్న కాలనీ నిర్మించడా నికి ప్రభుత్వం కేటాయించగా దానిపై సొసైటీ దారులు కోర్టుకు వెళ్లడంతో ఆ భూములను కలెక్టర్ శుక్లా పరిశీలించారు.

పడకలు పెంచేదెప్పుడు..?

- కాకినాడ జిజిహెచ్ కు పెరుగుతోన్న తాకిడి
- ఒకే బెడ్ పై ఇద్దరు, ముగ్గురు రోగులు
- కానరాని సౌకర్యాలు
- అరకొరగానే వైద్య సేవలు



కాకినాడ జిజిహెచ్‌లో రద్దీగా ఉన్న మాతా, శిశు విభాగం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ జీజీహెచ్‌కు రోజురోజుకూ రోగుల తాకిడి ఎక్కువవుతోంది. ఈ దష్ట్యా పడకల సంఖ్యను మరింతగా పెంచాల్సి ఉంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, సమీప అనకాపల్లి జిల్లాలోని కొన్ని మండలాల ప్రజలకు ఆరోగ్య ప్రదాయినిగా వైద్య సేవల్ని అందిస్తున్న కాకినాడ జిజిహెచ్‌కు రోగుల తాకిడి అంతకంతకు పెరుగుతోంది. ఈ ప్రాంతాల నుంచి వచ్చే రోగులతో నిత్యం కిటకిటలాడుతోంది. ప్రస్తుతం 1,065 పడకల సామర్థ్యం ఉన్న ఈ ఆసుపత్రిలో 42 విభాగాల ద్వారా సేవలు అందిస్తున్నారు. అయితే రోగుల సంఖ్యకు అనుగుణంగా అంతగా సౌకర్యాలు లేకపోవడంతో అరకొరగా మాత్రమే సేవలు అందుతున్నాయంటూ రోగులు చెబుతున్నారు.

పెరుగుతున్న రోగులు

సుమారు 26 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆసుపత్రిలో సుమారు 2వేల మంది ఇన్ పేషెంట్లు ఉంటున్నారు. దాదాపు రోజూ 3,500 మంది వరకు ఔట్ పేషెంట్లు వైద్యం కోసం ప్రతి రోజు వస్తుంటారు.అయితే పెరుగుతున్న సంఖ్యకు తగ్గట్టుగా సౌకర్యాలను పెంచాల్సిన ప్రభుత్వం అందుకు అనుగు ణంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. నిపుణులైన వైద్యులు, రూ.కోట్ల విలువైన పరికరాలు ఉన్నా రోగులకు సరైన సౌకర్యాలు అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో పలు సందర్భాల్లో రోగులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అవసరానికి తగినట్లు మందుల సరఫరా వ్యవస్థలో లోపాలను చక్కదిద్దే చొరవ చూపడం లేదు. మరోవైపు 2014 నుండి జిజిహెచ్‌కు ఆసుపత్రి అభివృద్ధి మండలి (హెచ్‌డీఎస్) నిధులు నిలిచిపోయాయి. దాంతో సౌకర్యాలు మెరుగుదల సమస్యగా మారింది. పర్మినెంట్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బది, వైద్యులు మొత్తంగా సుమారు రెండు వేల మంది సేవలు అందిస్తు న్నారు. వీరందరికీ ఆరోగ్యశ్రీ పథకం ఇన్సూరెన్స్ కంపెనీ వస్తున్న నిధుల నుంచి మాత్రమే జీత భత్యాలు, ఇతర అవసరాలు తీరుతున్నాయి.

పడకల పెంపుపై గతం నుంచీ ప్రతిపాదనలు



రోగుల అవసరాలకు అనుగుణంగా పడకల పెంపు కోసం గత నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నాం 1800 పడకల వరకు పెంచాలని జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగిన ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశంలో నిర్ణయించాం. పడకల పెంపుతో పాటు వైద్యులు, సిబ్బంది సంఖ్య, సౌకర్యా లను పెంచాల్సి ఉంది.

డాక్టర్ హేమలత, సూపరింటెండెంట్, జిజిహెచ్

పడకల పెంపు ప్రతిపాదనలతో సరి

రంగరాయ మెడికల్ కళాశాలకు బోధనాస్పత్రిగా ఉన్న జీజీహెచ్ తొలుత 1856 లో డిస్పెన్సరీగా మొదలై సేవల్ని ప్రారంభించింది. అనంతరం 1941 నుండి మెటర్నటీ వార్డు ఏర్పాటయి మాతా శిశువులకు సేవల్ని ప్రారంభించింది. 1956 లో రంగరాయ మెడికల్ కళాశాల అవిర్భవించడంతో బోధనాస్పత్రిగా రూపాంతరం చెందింది. గత 30 ఏళ్లుగా 1,065 పడకలు ఉండగా 2019 లో 1165 పడకలకు సామర్థ్యం పెంచారు. అయినా సరిపడని బెడ్ లు లేక రోగులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.మాతా శిశు విభాగంలో ఒకే మంచంపై ఇద్దరు తల్లులు, ఇద్దరి పిల్లలను ఉంచుతున్నారు. మెడికల్ వార్డు, సర్జికల్ వార్డులతో సహా అత్యవసర విభాగంలోనూ ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో పడకల సంఖ్యను పెంచేందుకు గత ప్రభుత్వం హయం నుంచి ప్రతిపాదనలు వెళు తున్నాయి. ఒకసారి 1500, మరో సారి 1800 పడకలకు పెంపు కోసం జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే ఇక్కడ సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం ఎప్పుడు చర్యలు తీసుకుంటుందోనని వేలాది మంది రోగులు ఎదురు చూస్తున్నారు.

చిరస్మరణీయుడు జ్యోతిబసు



నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

స్వాతంత్ర్య సమర యోధుడు, భారత కమ్యూనిస్టు ఉద్యమ తొలితరం నేత, కార్మికోద్యమ నేత జ్యోతిబసు 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జీ, ఉపాధ్యక్షులు కె. సత్తిరాజు లు జ్యోతిబసు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషబాబ్జీ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా 23 సంవత్సరాలు సుధీర్ఘ కాలం సేవలు అందించిన జ్యోతిబసు చిరస్మరణీయుడని, సిపిఎం వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులు గా ఉన్నారని, నిరాడంబరంగా జీవిస్తూ, నిజాయితీ గా పనిచేశారని తెలిపారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ జ్యోతిబసు విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, ఉన్నత చదువులు చదివి కష్టజీవుల కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. రైల్వే యూనియన్ నాయకులుగా కార్మికోద్యమాన్ని నిర్మించిన జ్యోతిబసు సిఐటియు వ్యవస్థాపక అఖిల భారత ఉపాధ్యక్షులుగా పని చేశారన్నారు. ఆయన బెంగాల్ ముఖ్యమంత్రిగా పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి 74వ రాజ్యాంగ సవరణకు మార్గదర్శిగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి తరం కార్మిక ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో దువ్వ శేషబాబ్జి, కె. సత్తిరాజు, పలివెల వీరబాబు, మలక వెంకట రమణలు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి సిఎం చేయూత



రాము ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - కాకినాడ

కోటనందూరు మండలం, ఎస్ఆర్ పేటకు చెందిన అన్నంరెడ్డి రాము సంవత్సర కాలం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నర్సీపట్నం పర్యటన సందర్భంగా ఆయనను కలిసి తన సమస్యను వివరించి ఆదుకోవాలని అభ్యర్థించాడు. రాము నిస్సహాయ పరిస్థితికి చలించిన ముఖ్యమంత్రి అతనికి వైద్య సహాయం అందించా ల్సిందిగా కాకినాడ జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ మేరకు మంగళవారం రాము జిల్లా కలెక్టర్ కృతికా శు క్లాను కలిశాడు. దీనిపై కోటనందూరు మెడికల్ ఆఫీసర్, డియంహెచ్‌ఓలతో అతని చికిత్స నిమితం అవసరమైన ఏర్పాట్లపై చర్చించి సత్వరం కోలుకునేలా మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. అతని చికిత్సకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం తరపున అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తన సమస్యపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా కు రాము ధన్యవాదాలు తెలిపారు.

సచివాలయ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

గ్రామ వార్డు సచివాలయాలలో గల వివిధ ఖాళీలను భర్తీ చేయుటకు త్వరలో ఎపి ప్రభుత్వ నోటిఫికేషన్ ఇవ్వనుందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ ఖాళీల వివరాల సేకరపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ కృతికా శుక్ల మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖల వారిగా రోస్టరు, రిజిస్టర్లు వెరిఫికేషన్ చేయుటకు ఒక కమిటీని నియమించనున్నట్లు తెలి పారు. ఆ కమిటీ వచ్చే శుక్రవారం నుండి అన్ని శాఖల అధికారులకు సంబంధిం చిన రోస్టరు, రిజిస్టర్లు ఆ కమిటీ బృందంతో వెరిఫికేషన్ చేయించుకుని, అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ కృతికా జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్‌పి సిఇఒ ఎన్‌వివి సత్యనారాయణ, డిఆర్ఓ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉప్పాడ వాటర్ ట్యాంక్ వద్ద కుళాయిల వద్ద నిల్వ ఉన్న మురుగనీరు

మురుగు వద్దే కొళాయిలు

- పట్టించుకోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఉప్పాడలోని వాటర్ ట్యాంక్ వద్ద పిచ్చి పిచ్చి మొక్కలతో నిండి ఉండి, గ్రామస్తులకు తాగునీరు అందిస్తున్న కొళాయిల వద్ద మురుగునీరు నిలువ ఉండడంతో క్రిమి కీటకాలతో దుర్వాసన వెదజల్లుతూ తాగునీరు కలుషితమవుతోందని ప్రజలు వాపోతు న్నారు. మండలంలో చాలాచోట్ల వీధి కులాయిల వద్ద మురుగునీరు పోయేందుకు మార్గం లేకపోవడంతో నిలవ ఉండి అంటు రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. అలాగే తాగునీరు అందించే ప్రధాన పైప్లైన్ లకు మధ్యలో వాల్వ్‌లు నిర్మిస్తారు. అయితే అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వాల్వ్‌లలో నీరు నిలవండి చెత్తా చెదారంతో నిండిపోతున్నాయి. అసలే సీజనల్ వ్యాధులతో బాధ పడుతూ ఉంటే కలుషిత జలాల సరఫరాతో ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పది రోజులకు క్లోరిన్ శాతాన్ని పరిశీలించాలని ఉన్న అధికారులు మాత్రం ఎక్కడ పరిశీలించడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు అధికారుల నిర్లక్ష్య ధోరణి మానుకొని వీధుల్లో నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించడమే కాకుండా, వాటర్ ట్యాంకుల వద్ద శుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

రూ.20 కోట్లు తాగేశారు..

పండక్కి మందుబాబులు కిక్కు ఇచ్చారు -మూడు రోజులు మత్తెక్కించిన అమ్మకాలు

-గత ఏడాదికంటే 10 శాతం పెరిగిన అమ్మకాలు - భారీగా పెరిగిన బెల్ట్ షాప్‌లు



మద్యం షాపు వద్ద మందుబాబులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రభుత్వ ఖజానాకు మందు బాబులు కిక్ ఇచ్చారు. గత ఏడాదికంటే 10 శాతంకు పైగా అమ్మకాలు పెరిగాయి. ఒక కాకినాడ జిల్లాలోని రూ.20 కోట్ల అమ్మకాలు జరగడం విశేషం. వరుస సెలవులు, ఆపై పండుగ సీజన్ మద్యం ప్రియులు తెగ తాగేశారు. ముచ్చటగా మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించుకున్న సంక్రాంతి పండుగ మద్యం అమ్మకాలతో రాష్ట్ర ఖజానాకు కాసుల వర్షం కురిపించింది. ఎక్సైజ్ శాఖకు నిజమైన పండుగ వచ్చినట్లు అయింది. మద్యం ధరలు పెరిగినప్పటికీ లెక్కలేకుండా తాగేశారు. అన్ని రకాల బ్రాండ్లను అందుబాటులో ఉంచడమే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి మద్యం మాఫియా భారీగా డంప్ చేసినట్టు, సమాచారం. కోడి పందేల బరుల వద్ద ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అమ్మకాలు జరపడం విశేషం. ఏదిఏమైనా వెలవెలబోతున్న ప్రభుత్వ ఖజానా సంక్రాంతి పేరుతో కళకళలాడింది.

గత ఏడాది కన్నా ఎక్కువే.. తెగ తాగేశారు!

గత సంవత్సరంతో పోలిస్తే మధ్యాహ్నం అమ్మకాలు పూర్తిగా ఎక్కువగా గత సంవత్సరంతో పోలిస్తే మద్యం అమ్మకాలు పెరిగాయని ఎక్సైజ్ గణాంకాలు తెలుపుతున్నాయి. మునుపన్నడు లేని విధంగా పెరిగిన అమ్మకాలు చూసి అధికారులు సైతం ఆశ్చర్యపోతున్నారు. గత ఏడాది కంటే 10 శాతానికి పైగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా అమ్మకాలు జరిగినట్లు అధికారిక గణాంకాల ద్వారా తెలుస్తుంది. రాష్ట్రంలో మద్యం ధరలు షాక్ కొట్టేటట్లు ఉన్నప్పటికీ, పండుగ పేరుతో మద్యం ప్రియులు ధరలకు వెనుకాడకుండా కొనుగోలు చేశారు. ఇదే సమయంలో ఇక్కడ దొరకని ఎన్నో రకాల మద్యం రకాలు కూడా పండుగ సందర్భంలో చాలా ప్రాంతాల్లో కనిపించాయి. పండుగ డిమాండ్ ను దష్టిలో ఉంచుకొని మద్యం మాఫియా పెద్ద ఎత్తున అన్ని రకాల బ్రాండ్లు పక్క రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తీసుకువచ్చి అమ్మకాలు సాగించినట్లుగా తెలుస్తోంది. మరీ ముఖ్యంగా కోడిపందేల బరుల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ లో అన్ని రకాల మద్యం అందుబాటులో ఉంచారు. ఏది ఏమైనప్పటికీ అధికారిక గణాంకాలే చుక్కలు చూపించేలా జరిగాయి.

ఊహకందని అమ్మకాలు

సంక్రాంతి పండుగ మూడు రోజులపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన మద్యం అమ్మకాలు ఊహించని విధంగా ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే అధికంగా ఈ విక్రయాలు కనిపిస్తున్నాయి. గత ఏడాది మూడు రోజుల అమ్మకాలు ఒక్కసారి పరిశీలిస్తే మూడు రోజుల్లో మొదటి రోజు ఐఎంఎల్ సేల్స్ 282900 కేసులు ఉండగా, బీర్ కేసులు 41189 , రూ. 6,45,60,640 రాగా, రెండొవ రోజు ఐఎంఎల్ సేల్స్ 309004, బీర్ కేసులు 54524 గాను రూ.7,37,87,450, మూడొవ రోజు ఐఎంఎల్ సేల్స్ 272592, బీర్ కేసులు 43916 గాను రూ. 6,29,35,950 వచ్చిందని, మొత్తంగా ముడు రోజులకు గానూ రూ. 20,12,84,040 ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ అధికారులు తెలుపుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే నాలుగు కోట్ల పైనే ఆదాయం పెరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ పండుగ మూడు రోజులు బాగా తాగిన మద్యం ప్రియులు విధంగా ఉంటే, ఇక పక్క రాష్ట్రాల నుండి అక్రమంగా ఖజానాకు మాత్రం కాసులకు కిక్కును ఇచ్చారు.

కొరవడిన ఎక్సైజ్ అధికారులు నిఘా..

పెరిగిన బెల్ట్ షాపులు

అయితే అమ్మకాల విషయంలోఎక్సైజ్ అధికారులు మెగా పూర్తిగా కొర బడిందని చెప్పాలి. ప్రతి గ్రామంలోనూ రెండు మూడు బెల్ట్ షాపులు, సారా వ్యాపారం విచ్చలవిడిగా సాగుతున్నాయి. దీనిపై అధికారులు నామమాత్ర దాడులతో సరిపెడుతున్నారు. నిఘా పెరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతు న్నారు. ప్రతి గ్రామంలోనూ రాజకీయ నాయకులు అండదండలతో బెల్ట్ షాపులు విచ్చల విడిగావ్యాపారం జరుగుతోంది. ఇది అధికారులకు తెలిసినప్పటికీ ఏమీ పట్టనట్టు వ్యవహారించడం అధికారుల పెద్ద చోద్యం.

వేమన జయంతిని ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి -కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి ఈ నెల 19వ తేదీన యోగి వేమన జయంతిని అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ వేడుకగా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ కృతికా శుక్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నేటి తరం బాలబాలికలకు యోగి వేమన జీవితం, శతక సాహిత్యంపై అవగాహన పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని ఆమె సూచించారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

మాజీ ముఖ్యమంత్రి కీ.శే.ఎన్‌టి రామారావు వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఈ నెల 18న స్థానిక కాశీలవారి వీధిలోని వెలమ కమ్యూనిటీ భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. యువత, ప్రజలు రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు .




గోదావరి కాల్వపై మధ్యలో నిల్చిపోయిన బోయినపూడి వంతెన నిర్మాణం పనులు

నిలిచిన వంతెన నిర్మాణం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట -కాకినాడ రోడ్డులో వికెరాయపురం వద్ద ఉండూరు శివారు మామిళ్ళదొడ్డికి వెళ్ళేందుకు గోదావరి కాల్వపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులు ఆగిపోయాయి. రూ.19.20 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో గత ఏడాది మే 26న వంతెన నిర్మాణం పనులకు ఎపీ స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావులు శంఖుస్థాపనలు చేశారు. కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభించి, కాల్వలో పిల్లర్లు వేసి వంతెన శ్లాబ్‌లు నిర్మించారు. అయితే ఈ దశలో మండల ఇంజనీరింగు అధికారులు సిఫార్సు చేసిన బిల్లులు మంజూరు కాలేనట్లు సమచారం. దాంతో సుమారు రెండు నెలలుగా ఎక్కడి పనులు అక్కడే నిల్చిపోయాయి. ఇంకా వంతెనకు ఇరువైపులా రెయిలింగులు, మిగిలిన కాల్వలపై వంతెనల పనులు పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం అసంపూర్తి వంతెనపై మామిళ్లదొడ్డి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. పనుల నాణ్యంగా జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లింపు జాప్యం వల్లే పనులు ఆగిపోయినట్లు తెల్సింది. వంతెన పనులు పూర్తి నాణ్యతతో వీలైనంత త్వరగా చేపట్టాలని బోయినపూడి వాసులు కోరుతున్నారు.

కార్టూ'నిజం'



సంక్రాంతి వేడుకల్లో సినీనటుల సందడి



-వాలీబాల్ విజేత ఎన్‌టి రాజాపురం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సినీనటుడు సమీర్, పరమి బాబు తదితరులు

ప్రజాశక్తి - గండేపల్లి

సమీర్ తదితర సినీ నటులు హంగామాతో గండేపల్లి మండలం ఎన్‌టి రాజాపురంలో సంక్రాంతి వేడుకలు అంబరాన్నం టాయి. మండల జడ్‌పిటిసి సభ్యులు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో సినీ నటులతో పాటు పాల్గొనడంతో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సంక్రాంతి వేడుకలను ఆనందోత్సహాలతో గడిపారు. మూడు రోజుల పాటు ఫ్లడ్ లైట్ వెలుతురులో జరిగిన వాలీబాల్ పోటీలలో సుమారు 20 టైంలో పాల్గొనగా వాటిలో ప్రథమ బహుమతి ఎన్టీ రాజాపురం, ద్వితీయ బహుమతి ప్రత్యేక బహుమతి నాలుగవ బహుమతులను సినీ నటుడు సమీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె వాతావరణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సంక్రాంతి వేడుకలు చాలా ఆనందాన్ని కలిగించాయన్నారు. కార్యక్రమంలో సినీ నటులుసమీర్, హేమ ,రజిత, శివ బాలాజీ , జ్యోతి,కృష్ణుడు తదితర నటులు పాల్గొన్నారు.

కాకినాడలో సినీ హీరో కిరణ్ అబ్బవరం సందడి



కాకినాడలో అభిమానులతో మాట్లాడుతున్న సినీ హీరో కిరణ్ అబ్బవరం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైవిధ్య భరిత కథలను ఎంచుకుంటూ సినీరంగంలో మంచి నటుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్న కిరణ్ అబ్బవరం మంగళవారం కాకినాడ పద్మప్రియ థియేటర్లో సందడి చేశారు. గీత ఆర్ట్స్ ప్రొడక్షన్లో నిర్మాణం పూర్తి చేసుకున్న వినరో భాగ్యము విష్ణు కథ సినిమా ప్రమోషన్‌లో భాగంగా కాకినాడ వచ్చిన హీరో కిరణ్ అబ్బవరం అభిమానులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేక్షకులను కలిసేందుకు తాను ఇక్కడికి వచ్చానని, వచ్చే నెలలో విడుదలయ్యే వినరో భాగ్యము విష్ణు కథ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పద్మప్రియ థియేటర్ యాజమాన్యం గీతా చిన్ని, భాస్కర్, రమేష్, నాని పాల్గొన్నారు.

ముగిసిన సంక్రాంతి సందడి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆటల పోటీలు, వాకిట ముంగిట కొలువుతీరిన రంగవల్లులు, హరిదాసులు, గంగిరెద్దుల మేళాలు, భోగి మంటలు, పిండి వంటలు, సంక్రాంతి కోడిపందాలు, గుండాటలు, కొత్త చుట్టాలు, ప్రభల తీర్థాలు, పాత స్నేహితుల కలయిక అంటూ సంక్రాంతి సందళ్లు గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణంలో ముగిశాయి. తాళ్లరేవు మండలంలో సంక్రాంతి సందర్భంగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, గ్రామీణ స్థాయి రంగవల్లుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలుచోట్ల మోడరన్ హరిదాసులు మారుతున్న కాలాన్ని కనుగుణంగా మోటార్ సైకిల్ పై పాటలు పాడుకుంటూ గ్రామాల్లో కలియతిరిగారు. పి. మల్లవరం గ్రామం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



- సమావేశంలో మాట్లాడుతున్న రాజా

చంద్రమాంపల్లిలో 24 నుంచి నాటిక పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం చంద్రమాంపల్లిలో ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల చతుర్ద నాటికల పోటీ నిర్వహిస్తున్నట్లు స్నేహ ఆర్ట్స్ అధ్యక్షులు గొందేసి రాజా అన్నారు. మంగళ వారం చంద్రమాంపల్లిలో స్నేహ ఆర్ట్స్ కార్యాలయం ఇందన బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్స రాలుగా ఈనాటిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నాలుగవ సంవత్సరం కూడా ఈ పోటీలను విజయవంతం చేయాలని పిలుపు చేశారు. ఈ ఆహ్వాన నాటక పోటీల ప్రారంభ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రమణారెడ్డి పాల్గొంటారన్నారు. 24 న సూపర్ స్టార్ కృష్ణ కళా ప్రాంగణంలో విశాఖపట్నం చైతన్య కళా స్రవంతి వారి " గుడి వెనుక నా స్వామి, సినిమాప్ప కల్చరల్ హైదరాబాద్ వారి 'దారులు' నాటికలు ప్రదర్శిస్తారన్నారు. 25 న రెబెల్ స్టార్ కృష్ణంరాజు కళా ప్రాంగణంలో శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి "గమ్యస్థానం వైపు", అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి 'రెండు నిజాల మధ్య', రాఘోష్ థియేటర్స్ చిలకలూరిపేట వారి 'నాన్న నేనొచ్చేస్తా' నాటికలు ప్రదర్శిస్తారన్నారు. 26 న సిరివెన్నెల సీతారామశాస్త్రి కళా ప్రాంగణంలో కళాంజలి హైదరాబాద్ వారి 'మనిషి మంచోడే', శ్రీ సాయి కార్తీక్ క్రియేషన్స్ కాకినాడ వారి 'రాయి' నాటికలు , స్నేహ ఆర్ట్స్ చంద్రమాంపల్లి వారి "ఆ రోజు కోసం' ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. సమావేశంలో గౌరవ సలహా దారులు కొత్తెం స్వామినాథన్, గౌరవాధ్యక్షులు గోగులపాటి సీతారామస్వామి, ఇందన బ్రహ్మానందం,ఉపాధ్యక్షులు దేవాడ పాపేశ్వరరావు, సహాయ కార్యదర్శి మంతెన సత్తిబాబు,కోశాధికారి మనేపల్లి రవీంద్ర,కేదారి నాగేశ్వరరావు,గొందేశి సత్యానందం, మంతెన సత్యనారాయణ (పండు), నూకల మంతి నానాజీ, పాలాని సత్తిబాబు, కురుమెళ్ళ శ్రీనివాస్,కర్రి స్వామి,మాగాపు నాగేశ్వరరావు, కంటి బోయిన ప్రసాద్, జ్యోతుల దొరబాబు, సమ్మెట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు

నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయంలో 6 తరగతి ప్రవేశానికి ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని నవోదయ ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి తెలిపారు.ప్రస్తుత కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని 43 మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ మూడు జిల్లాల పరిధిలో 45 సెంటర్లలో ఏప్రిల్ 29న పరీక్ష జరుగుతుందన్నారు. నవోదయ విద్యాలయంలో విలువలతో కూడిన నాణ్యమైన ఉచిత ఆధునిక విద్య, అత్యాధునిక సదుపాయాలతో కూడిన వసతి, పౌష్టికాహారంతో, క్రీడలు, సంగీతం, స్మార్ట్ క్లాస్ రూమ్ గైడ్స్, కంప్యూటర్ శిక్షణ, జేఈఈ, ఎన్ఈఈటీలకు ప్రత్యేక శిక్షణ తదితర అంశాలు నవోదయ ప్రత్యేకత అని రామిరెడ్డి తెలిపారు.



టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్‌న్ కలిసిన ఎంఎల్‌ఎ చినరాజప్ప, తనయుడు రంగనాగ్ లు

యువగళం పాదయాత్రకు సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - సామర్లకోటరూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ ఈ నెల 27నుండి ప్రారంభించనున్న యువగళం పాదయాత్రకు సంపూర్ణ మద్దతి స్తున్నట్లు పెద్దాపురం ఎంఎల్ఎ మాజీ మంత్రి నిమ్మకాయ చినరాజప్ప ప్రకటించారు. ఈ మేరకు సోమవారం టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు మాజీ మంత్రి నారా లోకేష్‌లను విజయవాడాలో చినరాజప్ప కలిసి మాట్లాడారు. నియోజవర్గంలో పాదయాత్ర విజయవంతానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చినరాజప్ప చెప్పారు. ఆయన వెంట తనయుడు నిమ్మకాయల రంగనాగ్ తదితరులు ఉన్నారు.

20 నుంచి గంధోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

మతసామరస్యానికి ప్రతీకగా పెద్దాపురం పట్టణంలో కొనసాగుతున్న షేక్ మదీనా పాచ్చా,షా రహమత్ తులా ఔలియా వార్ల గంధోత్సవం ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు జరుగుతుందని దర్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ లాయక్ ఆలీ తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిందువులు 9 మూరల నవాబుగా, ముస్లిములు నౌ గజ్ వలీ బాబాగా పిలుచుకునే ఈ దర్గా గంధోత్సవంలో అధిక సంఖ్యలో అన్ని మతాలవారు పాల్గొంటారన్నారు. అనాదిగా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఈ గంధోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20న అంజుమన్ వ్యవస్థాపకులు ఎంఎ సత్తార్ ఇంటి నుండి గంధం ఊరేగింపు మేళ తాళాలతో ప్రారంభమై దర్గాకు చేరుకుంటుందన్నారు. ఈ ఉత్సవంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మల రామస్వామి (బాబు), , మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి,, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు గోలి రామారావు, మట్టే శ్రీనివాస్‌లు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జనాబ్ బషీరుద్దీన్ తదితరులు పాల్గొంటారన్నారు.



సమావేశం లో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రమణ

భూహక్కు పత్రాల పంపిణీ వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భూ హక్కు పత్రాల పంపణీ ప్రక్రియ వేగంతం చేయాలని కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ అధికారులను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీసర్వేకి సంబంధించి కాకినాడ డివిజన్ తహశీల్దారులతో మంగళవారం ఆయన డివిజనల్ స్థాయి సమావేశం నిర్వహిచారు. డివిజన్ పరిధిలో జగనన్న శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీకి సంబంధించి 42,637 మందికి భూ హక్కు మంజూరయిందని, ఇప్పటివరకు 28,880మంది వరకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈ పత్రాలు ఈకేవైసీతో అను సంధానం చేసి పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్లు రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్‌లు కార్యాలయ పరిపాలన అధికారి వరహాలయ్య పాల్గొన్నారు.

బాధితురాలికి శివన్నారాయణ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

దీర్ఘకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాదితురాలకి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ముమ్మిడి వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. కాకినాడ జిల్లా ఉప్పంగల గ్రామ పంచాయతీ, తెలుగోడి పాలెంలో పేద కుటుంబానికి చెందిన కె.కళ్యాణి గత కొంత కాలంగా కేన్సర్‌తో బాధపడుతూండటంతో మహిళకు ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు, స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు శివన్నారాయణ స్పందించారు. మంగళవారం బాధితురాలి స్వగృహనికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహకారం అందజేశారు. ఇంకా వైద్య సహాయానికి అవసరమగు కొంత ఆర్థిక ఏర్పాటును చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట దడాల సువర్ణలత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలికి సహాయం అందిస్తున్న శివన్నారాయణ

నేడు జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు కాకినాడలోని జిల్లా పరిషత్ బాలయోగి సమావేశ మంది రంలో చైర్పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జడ్పి సిఇఒ. ఎన్వి సత్యనారాయణ తెలి పారు. కార్యక్రమానికి నాలుగు జిల్లాల అధికారులందరూ తప్పకుండా పాల్గొనాలని ఆయన తెలిపారు.

గుండెపోటుతో ఎంపిడిఒ రామారావుమృతి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

గుండెపోటుతో కొత్తపల్లి ఎంపీడీవో నంబూరి రామారావు సోమవారం రాత్రి కాకినాడ తన స్వగృహం వద్ద మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎంపీపీ కారే సుధా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్, వైసిపి మండల అధ్యక్షుడు ఆనల్ సుదర్శన్, సర్పంచులు కర్రి చిన్నారావు, పాలని దొరబాబు, ఉమ్మడి మేరీ జాన్, నాయకులు దాకే రాజ్ కుమార్ తదితరులు రామారావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.



ఎంపిడిఒ రామారావు ఫైల్



మాల మాస్టీలను సత్కరిస్తున్న వడ్డి ఏడుకొండలు

మాలమాస్టీలకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సంక్రాంతి అనంతరం గ్రామాల్లో తిరిగి బలపరాక్రమాలతో ప్రజలని అల రించిన మాల మాస్టీలకు విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడు కొండలు ఘనంగా సత్కరించారు. సుంకరపాలెం పంచాయతీ బాబా నగర్ గ్రామంలో మాల మాస్టీలను ఆయన దుశాలువ పూలమాలతో సత్కరించారు.

పేకాట శిబిరం పై దాడి

ప్రజాశక్తి - కరప

పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్టు కరప ఎస్ఐ ఎన్.రామకష్ణ తెలిపారు. అరట్లకట్ట గ్రామ శివారున పేకాట ఆడుతన్నారన్న సమాచారంతో ఏస్ఐ పోలీస్ సిబ్బందితో శిబిరం పై దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి రూ.13,680 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆంధ్ర రాష్ట్ర లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఈ నెల 22న వచ్చే ఆదివారం నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ, భద్రతా ఏర్పాటులు, బందోబస్త్ ఏర్పాట్ల విషయమై ఎస్.పి. ఎం. రవీంద్రనాథ్ బాబు పోలీస్ అధికారులు, స్టేట్, రీజనల్ కోఆర్డినేటర్లు, రెవెన్యూ అధికారులు, ఆర్టీసి అధికారులు, జిల్లా మెడికల్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం లో మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షకు హాజరైయ్యే అభ్యర్థులకు రక్షణ, ట్రాఫిక్, ప్రయాణ సౌకర్యాలు, పరీక్ష కేంద్రాలు వద్ద అభ్యర్థులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసి జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్ష రోజున జిల్లా నలు మూలల నుండి బస్సుసర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాకినాడ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శాంతిప్రభ మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి, అంబులెన్సులను సిద్దంగా ఉంచడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పరీక్షలు నిర్వహించు కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించ వలసిన నియమ నిబంధనలపై జిల్లా లోని పోలీస్ అధికారులకు ఎస్.పి. పలు సూచనలు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని నియమిస్తున్నట్టు పోలీసు అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ పకడ్బందీ చర్యలతో పాటు ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్.పి. పాటు, రాష్ట్ర స్థాయి పరీక్షల కన్వీనర్ ప్రొఫెసర్ సాయి బాబు కో- కన్వీనర్ ప్రొఫెసర్ శివ నాగరాజు, కాకినాడ జిల్లా కు పరీక్షల రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.హెచ్.ఎం. కృష్ణప్రసాద్, జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం.శ్రీనివాస్, అదనపు ఎస్.పి. (అడ్మిన్) పి. శ్రీనివాస్, అదనపు ఎస్.పి. బి. సత్యనారాయణ, కాకి నాడ ఆర్.డి.ఒ. బి.వి.రమణ, పెద్దాపురం ఆర్.డి.ఒ. జె.సీతా రామా రావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి. ఎం.అంబికా ప్రసాద్, కాకినాడ డి.ఎస్.పి. పి.మురళీకృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



జెఎన్‌టియుకెలో స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలిస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు, వీసీ ప్రసాదరాజు

పరీక్షపత్రాల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

ఎస్సీటీ పోలీస్ కానిస్టేబుల్ స్క్రీనింగ్ రాత పరీక్షకు సంబంధించిన పరీక్ష పత్రాలను జెఎన్‌టియుకెలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమల్‌లలో భద్రపరిచారు. ఈ నేపథ్యంలో మంగళవారం జెఎన్‌టియుకెలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు, వీసీ ప్రసాద్ రాజుతో కలిసి పరిశీలించి, ఆర్మ్డ్ గార్డులకు పలు సూచనలు చేశారు. పరీక్ష పత్రాలను భద్రపరచడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు ఎస్‌పి తెలిపారు.

23 నుంచి గోవాలో స్మార్ట్ సిటీల వర్క్ షాప్

- ఐసీసీసీ పనితీరుపై చర్చకు హాజరుకానున్న కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కేంద్ర పట్టణాభివృద్ధి, గహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 తేదీలలో గోవాలో డేటా అండ్ టెక్నాలజీపై వర్క్ షాప్ జరగనుంది. దేశంలోని 100 స్మార్ట్ సిటీ నగరాలకు సంబంధించిన సీఈవోలు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్, ఐఎఎస్ అధికారి కూనల్ కుమార్ పర్యవేక్షణలోఈ సదస్సు జరగనుంది. కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ సీఈవో, ఎండి కె.రమేష్ గోవా సదస్సుకు హాజరు కాను న్నారు. ఈ సదస్సులో అనేక స్మార్ట్ సిటీ నగరాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్స్ (ఐసీసీసీ) పనితీరు, ప్రయోజనాలు, మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలపై గోవా వేదికగా సీఈవోలు అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు ద్వారా వ్యక్తమైన అభిప్రాయాలను క్రోడీకరించి ఐసీసీసీలను మరింత పటిష్ట వంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడమే ఈ వర్క్ షాప్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు చెప్పారు.

రూ 98 కోట్లతో కాకినాడలో....

జిల్లా కేంద్రం కాకినాడలో ఏర్పాటుచేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ) అత్యంత సమర్థవంతంగా పనిచేస్తోంది. స్మార్ట్ సిటీలో ఎంపిక చేసిన ముఖ్యమైన 350 ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇవన్నీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానంగా పనిచేసేలా రూపకల్పన చేశారు. కాకినాడ సిటీలోని ట్రాఫిక్ లైట్లను కూడా సీసీసీ పర్యవేక్షిస్తోంది. దాదాపు 470 ప్రాంతాల్లో వైఫై నెట్వర్క్‌ను అందుబాటులోకి తెచ్చారు. వాతా వరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచెప్పేలా నగరంలోని 12 చోట్ల ఎన్విరాన్మెంట్ సెన్సార్లు కూడా పనిచేస్తున్నాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన పబ్లిక్ కాల్ సెంటర్ ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తోంది. వీటన్నింటినీ గోవాలో జరిగే వర్క్ షాప్ లో స్మార్ట్ సిటీ సీఈవో రమేష్ వివరించనున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామానికి చెందిన పల్లా గణపతి అదే గ్రామానికి చెందిన తన స్నేహితులు వీర రాఘవ, గవరసాన సాయిలతో కలిపి మోటార్ బైక్ పై ఈ నెల 16వ తేదీన కాకినాడ వెళ్లి రాత్రి సమయంలో తిరిగి తమ స్వగ్రామం వెళ్తుతున్నాడు. పెద్దాపురం శివారు గుడివాడ వద్ద ఎదురుగా వస్తున్న ఆటో బైకు ఢీకొన్నాయని పోలీసులు తెలిపారు. ఈ ప్రమా దంలో బైక్‌పై వెళతున్న . గాయపడిన ముగ్గురిని పెద్దాపురం ప్రభుత్వా సుపత్రికి తీసుకు వెళతుండగా దారిలో గణపతి మృతి చెందినట్టు తెలి పారు. మిగిలిన ఇద్దరికీ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జిల్లా ఆసుపత్రికి తరలించా రన్నారు. ఎస్ఐ వి.సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు. ప్రమాద వార్త తెలుసుకున్న రాష్ట్ర గహనిర్మాణ సంస్థ చైర్మన్, దవులూరి దొరబాబు క్షతగాత్రు లను పరామర్శించారు. సమాధానం గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యుల కు ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని దొరబాబు మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులను ఆదేశించారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున దొరబాబు



పుట్టిన దూడతో రైతు మోహన్‌రెడ్డి

జొన్నాడలో 'సహివాల్' ఆవుదూడ జననం

ప్రజాశక్తి-ఆలమూరు

జొన్నాడ గ్రామ ఉపసర్పంచ్, పాడి రైతు నాంద్ర నాగ మోహన్రెడ్డి పశు సంతతిలో అరుదైన ఆవు దూడ సాహివాల్ జన్మించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పశుసంపద అత్యంత అరుదుగాను పాకిస్తాన్, పంజాబ్ సరిహద్దులలో రైతుల వద్ద పెరుగుతుందన్నారు. ఉత్తమ దేశీయ జాతులలో ఒకటైన ఈ అరుదైన దేశవాళీ ఆవు జాతి పేరు సాహివాల్ అన్నారు. ఆవు పెయ్యి దూడ సంక్రాంతి రోజులలో తమ పశువుల మకాంలో జన్మించడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్థానిక పశు వైద్యులు డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇవి బలమైన వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయన్నారు. సాధారణ వ్యాధులతో పాటుగా తీవ్రమైన వేడిని తట్టుకోగలుగుతాయన్నారు. అలాగే వీటి నుండి పాలు దిగుబడి అధికంగానే ఉంటుందన్నారు. అందుకే వీటి రైతులు పెంచేందుకు తమ మకాంలో ఇష్టపడతారన్నారు.

విద్యుత్ స్తంభంపై పాదుల తొలగింపు

ప్రజాశక్తి-మండపేట



పాదులు తొలగిస్తున్న దృశ్యం

పట్టణంలో ఎమ్ఎల్ఎ క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న వీధిలో విద్యుత్ స్తంభానికి పాదులు నిం డుగా అల్లుకున్నాయి. దీంతో విద్యుత్ వైర్లకు పాదుల తీగలకు తాకితే వాటి ద్వా రా విద్యుత్ ప్రవాహం రావచ్చని 'ప్రజాశక్తి ' కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. పాదుల తీగలను తొలగించారు. స్థానికులు హర్షం వ్యక్తంచేశారు

వేలచింతలగూడెంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి- గోపాలపురం

వేలచింతలగూడెంలో సంక్రాంతి సంబరాలు అంబరానంటాయి. సినీనటులు, సినీ గాయకులు, జబర్దస్త్ కళాకారులు సందడి చేశారు. ప్రముఖ యాంకర్స్ శ్యామల, రవి, గాయకులు గీతా మాధురి, శ్రావణి భార్గవి, వాగ్దేవి, సాకేత్, అరుణ్, హనుమాన్ జబర్దస్త్ సద్దాం టీం స్కిట్లతో అలరించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు తదితరులు హాజరయ్యారు. ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రికెట్, కబడ్డీ, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ ప్రతినిధి గంట మధుకృష్ణ, గ్రామ పెద్దలు, సంక్రాంతి సంబరాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

144 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర పిహెచ్ సి పరిధిలోని కపిలేశ్వ రపురం శివారు నారాయణ లంక రామాలయం వద్ద మంగళ వారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్యశిబిరంలో మంగళవారం 144 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ సాకా శ్రీనివాస్ వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. డాక్టర్ పిఎన్ ఎస్‌డి.రత్నకుమారి, డాక్టర్ జె.అనూజ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పలు వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. డాక్టర్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ఎఫ్‌పిసి బృందం గర్భిణులు, చిన్నారులకు, వద్ధులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేస్తామన్నారు. కార్య క్రమానికి వచ్చిన గర్భిణులు, వృద్ధులు, బాలింతలకు కార్యక్రమ ప్రాముఖ్యతను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పి పి.దివ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్లు టి.రామకృష్ణారావు, వి.వెం కటేశ్వర్లు, ఎఎన్ఎంలు పి.శిరోమణి, పి.ఝాన్సీ భాయ్, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ రత్నకుమారి

24న వర్గీకరణ కోసం నిరసనలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఈ నెల 24న ఎమ్ఆర్‌పిఎస్, ఎమ్ఎస్ పార్టీలు కలిసి నియోజకవర్గ స్థాయి బి జె పి నాయకుల ఇంటి వద్దకు వెళ్లి వర్గీకరణ అమలు చేయించాలని నిరసనలు తెలియజేస్తామని ఎమ్ఆర్‌పిఎస్, ఎంఎస్ పార్టీలు నాయకులు అన్నారు. ఎస్‌సి వర్గీకరణ అంశంపై మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మంగళవారం జిల్లా ఎమ్ఆర్‌పిఎస్ కన్వీనర్ ఎస్.భైరవమూర్తి, మండల కన్వీనర్ వి.వెంకటేశ్వరరావు ఐ.పోలవరం, ముమ్మిడివరం ఎమ్ఎస్ పార్టీ మండల కన్వీనర్లు ముమ్మివరపు విక్రమ్, అయినవిల్లి నాగరాజు కలిసి బిజెపి మండల అధ్యక్షులు రాయపురెడ్డి భైరవమూర్తికి వినతిపత్రం అందజేశారు.



జాతీయ రహదారిలో బైక్, కారు ఢీకొన్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకులకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని బుర్రిలంక జాతీయ రహదారిలో మంగళవారం మోటార్ సైకిల్, కారు ఢీకొన్న సంఘటనలో తండ్రీకొడుకులు తీవ్రగాయాల పాలయ్యారు. స్థానికులు సమాచారంతో 108 వాహనంలో క్షతగాత్రులను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి పరిస్థితి విషమంగా వున్నట్లు కడియం పోలీసులు తెలిపారు.

96 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన మండలం బలుసు తిప్పలో మోటార్ సైకిల్ పై యానానికి చెందిన అక్రమంగా తరలిస్తున్న 96 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాలువ గట్టు రోడ్డులో బైక్ మీద తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులతో పాటు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యంసీసాలు

పేకాడుతున్న ఇద్దరు అరెస్ట్

అలాగే కందికుప్ప గ్రామంలో పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి రూ.21,500 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేరాలు ఘోరాలు

72 మందిపై కేసులు నమోదు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏలేశ్వరం పోలీసులు 70 మందిపై పలు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ కోడి కత్తులు తయారు చేసే వారిని 25 మందిని అదుపులోకి తీసుకుని వారి నుండి 100 కత్తులు స్వాధీనం చేసుకుని తహశీల్దార్ వద్ద బైండోవర్ చేశామన్నారు. సంక్రాంతి మూడు రోజులు కోడి పందాలు, గుండాట ఆడే వారిని 30 మంది మీద కేసులు నమోదు చేసి, గుండాట బోర్డులు ధ్వంసం చేసి, కోళ్ళ కత్తులు నగదు స్వాధీనం చేసుకుని మరో 17 కేసులు నమోదు చేశామన్నారు.

పాన్ షాప్ దగ్ధం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట రాజానగరం ఏడీబి రోడ్ లో సోమవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో రాక్ సిరామిక్ ఫ్యాక్టరీ ఎదురుగా ఒక పాన్ షాప్ దగ్ధమై సుమారు రూ.70 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని పెద్దాపురం సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీహరి జగన్నాథం తెలిపారు. సోమవారం సాయంత్రం 5:30 గంటలకు విద్యుత్ షార్ట్సర్క్యూట్ వల్ల పాన్ షాప్ ప్రమాదానికి గురైందని బాధితుని సమా చారం మేరకు తన సిబ్బందితో సంఘ టన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. బాధితుడు ఈశ్వరపు వాసు మాట్లాడుతూ సంక్రాంతి వేళ ఉపాధి పోయిందని వాపోయాడు.